ఈ) కింది బొమ్మ చూడండి. పదం చదువండి. అక్షరాలు చదువండి.



ఆట

ఆట

ఆ ట

ఆ ట

ఉ) కింది గళ్ళలోని అక్షరాలు చదువండి. అడిగిన అక్షరాలు చూడండి. చదువండి.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| త | బ | ల | కం | జ | ర | ఆ | ట |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |

7వ అక్షరం ఏమిటి? 1, 3 అక్షరాలు కలిపి చదువండి.

8వ అక్షరం ఏమిటి? 5, 1 అక్షరాలు కలిపి చదువండి.

1వ అక్షరం ఏమిటి? 4, 8, 4 అక్షరాలు కలిపి చదువండి.

3వ అక్షరం ఏమిటి? 5, 3, 5 అక్షరాలు కలిపి చదువండి.


ఊ) కింది పదాలు చదువండి.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| తల | కరం | లత | కంత | జలజల | కటకట | లత | తల |
| బలం | తరం | ఆట | బకం | కరకర | లబలబ | లత | తబల |



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ


ఎ) కింది బొమ్మను తగిన అక్షరంతో జతపరచండి.



















క

ల

జ

ట

బ


రం

ఆ

త



## III రాయండి



అ) కింది చుక్కలు కలుపుతూ అక్షరాలు రాయండి. కలిపి చదువండి.


| ఆ ట | ల త ఆ ట |
|---|---|
| ఆ ట | ల త ఆ ట |
| ఆ ట | ల త ఆ ట |
| ఆ ట | ల త ఆ ట |

ఆ) కింది పదాలు గీతల్లో అందంగా రాయండి.

ఆట    కంటకం    కటకట







## IV సృజనాత్మకత


అ) గేయాన్ని పాడండి. పాడిగించండి.



చింత గింజతో ఆడేటి


కండ్లకు గంతలు గట్టి

ఆ) కింది బొమ్మ చూడండి. మీరు గీయండి.
రంగులు వేయండి. పేరు రాయండి.





# 4. ఉంగరం (ఉ, గ, ర)



రంగు రంగుల ఉంగరం
రతనాల ఉంగరం
ఎముడాల జాతరలో
దొరికేటి ఉంగరం
జాతరలో మా తాత
కొనిచ్చిన ఉంగరం
మా దోస్తులందరికి
నచ్చినా ఉంగరం
చూపుడు వేలు మీద
చుక్కసుంటి ఉంగరం
ఎర్రెర్ర ఉంగరం
ఎముడాల ఉంగరం



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

# I వినండి - మాట్లాడండి



అ) గేయం పాడండి. అభినయించండి.

ఆ) పాఠం బొమ్మలో ఏమేం కనిపిస్తున్నవి? వాటి గురించి చెప్పండి.

ఇ) జాతరలో ఉంగరాలు కాకుండా ఇంకా ఏమేం దొరుకుతవి?

ఈ) చేతివేళ్ళకి ఉంగరాలు పెట్టుకుంటారు గదా! అట్లాగే మెడలో ఏ నగలు పెట్టుకుంటారు?

# II చదువండి

అ) కింది వాక్యాలు గేయంలో గుర్తించి వాటి కింద గీత గీయండి.

1. రంగు రంగుల ఉంగరం
2. నచ్చినట్టి ఉంగరం
3. ఎర్రెర్ర ఉంగరం
4. ఎముడాల ఉంగరం

ఆ) గేయంలో "ఉంగరం" పదాన్ని గుర్తించి '○' చుట్టండి.

ఇ) కింది వాక్యాల్లో "ఉంగరం" పదానికి '○' చుట్టండి.

1. పాప వేలికి ఉంగరం ఉన్నది.
2. పెండ్లికూతురు వేలికి ఉంగరం ఉన్నది.
3. పెట్టెలో ఉంగరం ఉన్నది.

ఈ) కింది బొమ్మను చూడండి. పదాన్ని చదువండి. అక్షరాలు చదువండి.




ఉంగరం

| ఉం | గ | రం |
|---|---|---|

| ఉం | గ | రం |
|---|---|---|

ఉ) కింది అక్షరాలు చదువండి.

| ల | త | ఉం | గ | రం |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |

3వ అక్షరం ఏమిటి?

4వ అక్షరం ఏమిటి?

5వ అక్షరం ఏమిటి?

2, 5 అక్షరాలు కలిపి చదువండి.

4, 5 అక్షరాలు కలిపి చదువండి.

2, 4, 5 అక్షరాలు కలిపి చదువండి.

ఊ) కింది ఖాళీలలో అవసరమైన చోట రం, గం, జం చేర్చి రాయండి. ఆ పదాలు చదువండి.

1. త ______
2. క ______
3. ఉంగ ______
4. తగ ______
5. బల ______
6. తరం ______
7. గ ______
8. జల ______

ఎ) కింది పదాలు చదువండి.

| | | | |
|---|---|---|---|
| బంక | గతం | రజతం | కటకట |
| గజం | గరం | ఉంగరం | గజగజ |
| తలం | ఆగం | బంజర | లబలబ |
| బలం | జరం | ఉరగం | గబగబ |



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

# III రాయండి



అ) కింది చుక్కలు కలుపుతూ అక్షరాలు రాయండి. కలిపి చదువండి.

| గ | రం |
|---|---|
| గ | రం |
| గ | రం |
| గ | రం |
| గ | రం |

| ఉం | గ | రం |
|---|---|---|
| ఉం | గ | రం |
| ఉం | గ | రం |
| ఉం | గ | రం |
| ఉం | గ | రం |

| ర | జ | తం |
|---|---|---|
| ర | జ | తం |
| ర | జ | తం |
| ర | జ | తం |
| ర | జ | తం |

ఆ) కింది పదాలు గీతల్లో అందంగా రాయండి.

ఉంగరం బలగం ఆటంకం

ఇ) కింది అక్షరాలు కలిపి చదువండి. రాయండి.

గ — తం ______
గ — రం ______
గ — జం ______

జ — త ______
జ — లగ ______
జ — లజ ______


బ — లం ______
బ — కం ______
బ — లగం ______

ర — కం ______
ర — జతం ______
ర — జం ______

ఈ) కింది అక్షరాలతో ఏర్పడే పదాలు చెప్పండి. గీతల మధ్య అందంగా రాయండి.

1. తాత వేలికి  ఉంది.

తాత వేలికి ........................ ఉంది.

2. గుడి  మోగింది.

గుడి ........................ మోగింది.



3.  అనగా శిరస్సు.

........................ అనగా శిరస్సు.

ఉ) గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.

| | | |
|---|---|---|
| త | బ | ల |
| కం | జ | ర |
| ఉం | గ | రం |

1. బకం
2. ........................
3. ........................
4. ........................
5. ........................
6. ........................
7. ........................
8. ........................
9. ........................
10. ........................

# IV సృజనాత్మకత




కింది బొమ్మను చూడండి. మీరు గీయండి. రంగులు వేసి దాని పేరు రాయండి.






తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ



# 5. శనగ (శ, న, గ)



ముద్దు మాటలు పలికె ఓ రామచిలుకా
శనగ చేనుకు నువ్వు కావలికి పోతే
నీ చిలుక ముక్కుకు సత్తు వేయింతు
గుజ్జారి కాళ్ళకు గజ్జెలేయింతు
నువు పోయె తొవ్వల్ల శనగ పోయింతు
శనగ తిని సెయికడుగ సెలమ తోడింతు.

## I వినండి - మాట్లాడండి

అ) గేయం పాడండి. అభినయించండి.

ఆ) పాఠం బొమ్మను చూడండి. మాట్లాడండి.



ఇ) పాఠంలో రామచిలుక ఉన్నదిగదా!
మీకు ఏ పక్షి అంటే ఇష్టం. ఎందుకు?

ఈ) చేలలో ఏ ఏ పంటలు పండిస్తారు?

ఉ) శనగలతో ఏం వండుతారు?

## II చదువండి

అ) కింది వాక్యాలను, పదాలను గేయంలో గుర్తించండి.

1. నీ చిలుక ముక్కుకు సత్తు వేయింత.
2. నువు పోయే తొవ్వల్ల శనగ పోయింత.
3. ముద్దు మాటలు, సెలమ, రామచిలుకా.

ఆ) గేయంలో 'శనగ' పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.

ఇ) కింది బొమ్మలు చూసి వాక్యాలు చెప్పండి. కింది వాక్యంలోని 'శనగ' పదానికి '◯' చుట్టండి.



బండిపై శనగలు అమ్ముతున్నారు.



పిల్లలు శనగలు కొంటున్నారు.



పిల్లలు శనగలు తింటున్నారు.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

ఈ) కింది బొమ్మలు చూడండి. పదాన్ని చదువండి. అక్షరాలు చదువండి.



శనగ

శనగ

| శ | న | గ |
|---|---|---|

శ న గ

ఉ) కింది గళ్ళలో ఉన్న అక్షరాలు చెప్పండి.

| శ | న | గ | క | రం |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

3వ అక్షరం ఏమిటి?

2, 3 అక్షరాలు కలిపి చదువండి.

1, 5 అక్షరాలు కలిపి చదువండి.

2, 3, 5 అక్షరాలు కలిపి చదువండి.

ఊ) కింది పదాలు చదువండి.

| | | | |
|---|---|---|---|
| శరం | రంగం | శనగ | గజగజ |
| శకం | శంకరం | ఆగటం | గబగబ |
| గజం | నరకం | శకటం | గలగల |
| జగం | తగరం | శతకం | గరగర |
| తరం | ఉంగరం | కరం | టకటక |
| జనం | గగనం | రంగ | లబలబ |
| రకం | గంగ | నకనక | జరజర |
| కలశం | నరం | నగరం | కటకట |
| నలత | గతం | శకలం | బలగం |

# III రాయండి



అ) కింది చుక్కలు కలుపుతూ అక్షరాలు రాయండి. కలిపి చదువండి.

| శ | న | గ |
|---|---|---|
| శ | న | గ |
| శ | న | గ |
| శ | న | గ |
| శ | న | గ |

| క | ల | శం |
|---|---|---|
| క | ల | శం |
| క | ల | శం |
| క | ల | శం |
| క | ల | శం |

| శ | త | కం |
|---|---|---|
| శ | త | కం |
| శ | త | కం |
| శ | త | కం |
| శ | త | కం |

ఆ) కింది పదాలు గీతల్లో అందంగా రాయండి.

శనగ నగరం శకటం

ఇ) బొమ్మను చూసి కింది ఖాళీల్లో సరైన పదాలు రాయండి.

1. పాప వేలికి  ఉన్నది.

2. నాకు  లు ఇష్టం.

పాప వేలికి ........................ ఉన్నది.

నాకు .................... లు ఇష్టం.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

ఈ) గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.

| | | |
|---|---|---|
| క | ట | శ |
| ల | త | ఆ |
| ర | గ | బ |
| ం | న | జ |

1. ..........................
2. ..........................
3. ..........................
4. ..........................
5. ..........................
6. ..........................
7. ..........................
8. ..........................
9. ..........................
10. ..........................


ఉ) కింది అక్షరాలకు చెందిన గడులలో తెలిసిన పదాలు రాయండి.

| శ | న | గ |
|---|---|---|
| | | |

## IV సృజనాత్మకత



కింది బొమ్మను చూడండి. మీరు గీయండి. రంగులు వేసి దాని పేరు రాయండి.





# 6. అనప (అ, న, ప)



అన్న తెచ్చే అనపకాయ
అమ్మకు ఇచ్చే అనపకాయ
ఉడకబెట్టే అనపకాయ
అక్క ఒలిచే అనపకాయ
గుడాలుచేసె అనపకాయ
పచ్చికారం అనపకాయ
అందరు మెచ్చే అనపకాయ
ఆహా! ఓహో! అనపకాయ!






తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

## I వినండి - మాట్లాడండి



అ) గేయం పాడండి. అభినయించండి.

ఆ) పాఠం బొమ్మ చూడండి. ఎవరేం చేస్తున్నారో చెప్పండి.



ఇ) పాఠంలో అనపకాయ గుడాలు చేస్తారని చెప్పారు కదా! ఇంకా వేటితో గుడాలు చేస్తారు?

ఈ) మీకు ఏ గుడాలంటే ఇష్టం? ఎందుకు?

## II చదువండి



అ) కింది వాక్యాలు, పదాలు గేయంలో గుర్తించండి. కింద గీత గీయండి.

1. అక్క ఒలిచే అనపకాయ.
2. గుడాలు చేసె అనపకాయ.
3. అందరు మెచ్చే అనపకాయ.
4. అమ్మ, పచ్చికారం, ఆహా!

ఆ) గేయంలో 'అనప' పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.

ఇ) కింది వాక్యాల్లో 'అనప' పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.

1. చేనులో అనపకాయలు తెంపుతున్నరు.
2. జలజ అనపకాయలు ఒలుస్తున్నది.
3. అమ్మ అనపగింజలతో గుడాలు చేస్తున్నది.

ఈ) కింది బొమ్మలు చూడండి. పదాన్ని చదువండి. అక్షరాలు చదువండి. ఈ అక్షరాలను వర్ణమాల చార్టులో గుర్తించండి.



అనప

అనప

| అ | న | ప |
|---|---|---|

| అ | న | ప |
|---|---|---|

ఉ) కింది గళ్ళలో ఉన్న అక్షరాలను చెప్పండి.

| అ | న | ప | శ | క | టం |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

6వ అక్షరం ఏమిటి?

3, 6 అక్షరాలు కలిపి చదువండి.

1, 2, 6 అక్షరాలు కలిపి చదువండి.

5, 3, 6 అక్షరాలు కలిపి చదువండి.

ఊ) కింది పదాలు చదువండి.

| | | | | |
|---|---|---|---|---|
| అలక | బలం | శరం | కపటం | శనగ |
| నటన | కనకం | పంజరం | శకటం | తబల |
| పలక | జనప | నగరం | కలశం | ఆన |
| తరక | రంపం | అనంతం | ఉంగరం | కంజర |

ఎ) కింది వరుస పదాలలో వేరుగా ఉన్న పదాలు గుర్తించండి. వాటిని పక్కగడులలో రాయండి.

1. అలక, అనప, అలక, అలక
2. ఉరగం, ఉరగం, ఉరగం, ఉంగరం
3. పంజరం, పంకజం, పంకజం, పంకజం
4. జలం, జపం, జలం, జలం



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

# III రాయండి



అ) కింది చుక్కలు కలుపుతూ అక్షరాలు రాయండి. కలిపి చదువండి.

| అ | న | ప |
|---|---|---|
| అ | న | ప |
| అ | న | ప |
| అ | న | ప |
| అ | న | ప |

| అం | జ | నం |
|---|---|---|
| అం | జ | నం |
| అం | జ | నం |
| అం | జ | నం |
| అం | జ | నం |

| ప | క | ప | క |
|---|---|---|---|
| ప | క | ప | క |
| ప | క | ప | క |
| ప | క | ప | క |
| ప | క | ప | క |

ఆ) కింది పదాలు గీతల్లో అందంగా రాయండి.



అంపకం అనపటం పలకటం

ఇ) కింది అక్షరాలు కలిపి చదువండి. రాయండి.

అ — ర ______
అ — లక ______
అ — టక ______

శ — కలం ______
శ — తకం ______
శ — కటం ______

ఈ) కింది బొమ్మల పేర్లు రాయండి.

........................... ........................... ........................... ...........................

........................... ........................... ........................... ...........................

ఉ) అ ఆ ఉ క గ జ ట త న ప బ ర శ ం

ఈ అక్షరాలతో వచ్చే రెండు అక్షరాల పదాలు, మూడక్షరాల పదాలు, నాలుగక్షరాల పదాలు పట్టికలో రాయండి.

| రెండక్షరాల పదాలు | మూడక్షరాల పదాలు | నాలుగక్షరాల పదాలు |
|---|---|---|
| | | |

## IV సృజనాత్మకత



అ) గేయాన్ని పొడిగించి చెప్పండి.

మామ తెచ్చే ______________________

______________________________


అవ్వకు ఇచ్చే ______________________

______________________________






తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ



# 7. సవరం (స, వ)



నాయన ఇంటికి వచ్చిండు
పాపకు సవరం తెచ్చిండు
సవరం గూట్లో పెట్టిండు
సవరం అమ్మ చూసింది
గూట్లో సవరం తీసింది
చిట్టీ జడకు వేసింది
తమ్ముడు జడను చూసిండు
సవరం పట్టుక గుంజిండు
సవరం ఊడి పోయింది
ఫక్కున అక్క నవ్వింది.

## I వినండి - మాట్లాడండి



అ) గేయం పాడండి. అభినయించండి.

ఆ) పాఠం బొమ్మ చూడండి. ఏం జరుగుతున్నదో చెప్పండి.

ఇ) సవరం ఎప్పుడెప్పుడు పెట్టుకుంటారు? ఎందుకు పెట్టుకుంటారు?

ఈ) సవరం వేసిన జడకు ఏమేం పెట్టుకుంటారు?



## II చదువండి



**అ) కింది వాక్యాలు, పదాలు గేయంలో గుర్తించండి. వాక్యాల కింద గీత గీయండి. పదాలకు '◯' చుట్టండి.**

1. పాపకు సవరం తెచ్చిండు.
2. గూట్లో సవరం తీసింది.
3. సవరం ఊడిపోయింది.
4. ఇంటికి, జడకు, చూసింది, గుంజిండు.

**ఆ) కింది బొమ్మలు చూసి వాక్యాలు చెప్పండి. కింది వాక్యాల్లో 'సవరం' పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.**



అమ్మ పాపకు సవరంతో జడ వేస్తున్నది.



పాపకు సవరంతో వేసిన జడలో పూలు పెట్టింది.



పాప సవరం జడ ముచ్చటగా ఉన్నది.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

ఇ) కింది బొమ్మ చూడండి. పదాన్ని చదువండి. అక్షరాలు చదువండి.



సవరం

## సవరం

| స | వ | రం |
|---|---|---|

| స | వ | రం |
|---|---|---|

ఈ) కింది గళ్ళలోని అక్షరాలు చదువండి.

| స | వ | ర | ం | న | ప |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

3వ అక్షరం ఏమిటి?

2, 3, 4 అక్షరాలు కలిపి చదువండి.

3, 4, 6, 4 అక్షరాలు కలిపి చదువండి.

5, 3, 4 అక్షరాలు కలిపి చదువండి.

ఉ) కింది పదాలు చదువండి.

| | | |
|---|---|---|
| నస | వనం | వరస |
| బస | జనం | నలక |
| వస | నరం | సరసర |
| పస | వరం | నరకం |
| సంత | రసం | వసంతం |
| వంత | పనస | సంతకం |

## III రాయండి



అ) కింది చుక్కలు కలుపుతూ అక్షరాలు రాయండి. కలిపి చదువండి.

| స | వ | రం |
|---|---|---|
| స | వ | రం |
| స | వ | రం |
| స | వ | రం |
| స | వ | రం |

| వ | ర | స |
|---|---|---|
| వ | ర | స |
| వ | ర | స |
| వ | ర | స |
| వ | ర | స |

| సం | త | కం |
|---|---|---|
| సం | త | కం |
| సం | త | కం |
| సం | త | కం |
| సం | త | కం |

ఆ) కింది పదాలు గీతల్లో అందంగా రాయండి.

సంజన పంజరం వలవల శనగ


.......................... .......................... .......................... ..........................

.......................... .......................... .......................... ..........................

ఇ) బొమ్మ చూసి కింది ఖాళీల్లో సరైన పదాలు రాయండి.

1.  తో చెక్క మొద్దులు కోస్తున్నాడు.

.......................... తో చెక్క మొద్దులు కోస్తున్నాడు.

2. చేపలు  లో చిక్కాయి.

చేపలు .......................... లో చిక్కాయి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

ఈ) గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.

| | | |
|---|---|---|
| వ | జ | ల |
| అ | న | ర |
| ం | త | స |

1. అర
2. ..........
3. ..........
4. ..........
5. ..........
6. ..........

ఉ) కింది అక్షరాలనుపయోగించి జంట పదాలు రాయండి.





ఉదా: బరబర

## IV సృజనాత్మకత




బొమ్మ చూడండి. బొమ్మలో ఎవరెవరున్నారు? వాళ్ళకు పేర్లు పెట్టండి. వాళ్ళు ఏం మాట్లాడుకుంటున్నారో చెప్పండి?





# 8. ఊడ (ఊ, డ)



ఊడ పట్టి ఊగుదాం
కొమ్మలెక్కి దుంకుదాం
ఊడ పట్టి పాకుతూ
కొమ్మ మీద చేరుదాం
ఊడ నుంచి ఊడకు
కొమ్మ నుంచి కొమ్మకు
అందకుండ దుంకుదాం
కోతి కొమ్మ ఆడుదాం



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ


# I వినండి - మాట్లాడండి

అ) గేయం పాడండి. అభినయించండి.

ఆ) పాఠం బొమ్మలో ఎవరెవరు ఏమేం చేస్తున్నారు?

ఇ) ఊడలు పట్టుకొని ఊగుతుంటె మీకు ఏమి అనిపిస్తుంది?

ఈ) ఊడలలాగా ఇంకా వేటితో ఊగవచ్చు?



ఉ) గేయంలో పిల్లలు చెట్టుపై ఆడుకుంటున్నారు కదా! నీవు ఏమేం ఆటలు ఆడుతావు? నీకు ఏ ఆటంటే ఇష్టం?

# II చదువండి

అ) గేయంలోని కింది వాక్యాలు, పదాలు గుర్తించండి. వాక్యాల కింద గీత గీయండి. పదాలకు '◯' చుట్టండి.

1. ఊడపట్టి పాకుతూ
2. కొమ్మ నుంచి కొమ్మకు
3. ఊడ పట్టి ఊగుదాం
4. దుంకుదాం, చేరుదాం, అందకుండ, ఆడుదాం

ఆ) కింది వాక్యాల్లో 'ఊడ' పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.

1. చెట్టుకు ఊడలు ఉన్నాయి.
2. ఊడల చెట్టు దగ్గరకి పిల్లలు పోయినారు.
3. పిల్లలంతా ఊడలు పట్టుకొని ఊగుతున్నారు.

ఇ) కింది బొమ్మ చూడండి. పదాన్ని చదువండి. అక్షరాలు చదువండి.



ఊడ

ఊడ

| | |
|---|---|
| ఊ | డ |

| | |
|---|---|
| ఊ | డ |

ఈ) కింది గళ్ళలోని అక్షరాలు చెప్పండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఊ | డ | ల | ట | త | క |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

1, 4 అక్షరాలు కలిపి చదువండి.

1, 6 అక్షరాలు కలిపి చదువండి.

5, 3 అక్షరాలు కలిపి చదువండి.

5, 2, 6 అక్షరాలు కలిపి చదువండి.

ఉ) కింది పదాలకు 'టం' చేర్చి చదువండి. రాయండి.

ఊగ ________ నడప ________

ఆడ ________ కలప ________

తరగ ________ కరవ ________

పలక ________ కడగ ________



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

# III రాయండి

అ) కింది చుక్కలు కలుపుతూ అక్షరాలు రాయండి. కలిపి చదువండి.

| ఊ | డ |
|---|---|
| ఊ | డ |
| ఊ | డ |
| ఊ | డ |
| ఊ | డ |

| ఆ | డ | టం |
|---|---|---|
| ఆ | డ | టం |
| ఆ | డ | టం |
| ఆ | డ | టం |
| ఆ | డ | టం |

| ఉ | ర | వ | టం |
|---|---|---|---|
| ఉ | ర | వ | టం |
| ఉ | ర | వ | టం |
| ఉ | ర | వ | టం |
| ఉ | ర | వ | టం |

ఆ) కింది పదాలు గీతల్లో అందంగా రాయండి.

ఊక ........ వడ ........ ఊట ........ పనస ........

........................ ........................ ........................ ........................

........................ ........................ ........................ ........................

తగరం ........ తడక ........ కంజర ........ డబడబ ........

........................ ........................ ........................ ........................

........................ ........................ ........................ ........................

ఇ) కింది బొమ్మలకు తగిన పదాలు రాయండి.







........................ ........................ ........................

........................ ........................ ........................

ఈ) కింది పదాలు చదువండి. వాటిని కింది అక్షరాలకు చెందిన గడులలో రాయండి.

| | | | |
|---|---|---|---|
| కల | వల | పలక | పడవ |
| వడ | బండ | తబల | తల |
| అరక | బలపం | కలప | తడక |

| ల | క | డ |
|---|---|---|
| | | |

## IV సృజనాత్మకత




చుక్కలు కలుపుతూ బొమ్మ గీయండి. రంగులు వేయండి. బొమ్మ పేరు రాయండి.






# 9. దండ (ద)



తీరొక్క పూలను తెంపుకొచ్చితిని
సూదీ దారం తోటి దండ గుచ్చితిని
చేమంతుల దండ అమ్మకిచ్చితిని
కనకాంబరం దండ అక్కకిచ్చితిని
లిల్లిపూల దండ చెల్లెకిచ్చితిని
పొన్నపూల దండ పాపకిచ్చితిని
సన్నజాజి దండ వదినెకిచ్చితిని
గులాబీల దండ గుడిల ఇచ్చితిని
ఇంటి దర్వాజకు బంతిపూదండ
నా చిట్టి జడకేమొ సిరిమల్లెదండ

# I వినండి - మాట్లాడండి

అ) గేయం పాడండి. అభినయం చేయండి.



ఆ) పాఠం బొమ్మ చూడండి. ఎవరెవరు ఏం చేస్తున్నారో చెప్పండి.

ఇ) ఏ ఏ పూల దండలను ఎవరెవరికిచ్చారు?

ఈ) నీకు ఏ పూలంటే ఇష్టం? ఎందుకిష్టం?

ఉ) పూలదండలు ఎప్పుడెప్పుడు ఉపయోగిస్తారు? ఎవరెవరికి వేస్తారు?

# II చదువండి

అ) గేయంలో కింది వాక్యాలు, పదాలు గుర్తించండి. వాక్యాల కింద గీత గీయండి. పదాలకు '◯' చుట్టండి.

1. చేమంతుల దండ అమ్మకిచ్చితిని
2. పొన్నపూల దండ పాపకిచ్చితిని
3. ఇంటి దర్వాజకు బంతిపూల దండ
4. పొన్నపూల, గులాబీలు, సన్నజాజి, సిరిమల్లె

ఆ) గేయంలో 'దండ' అన్న పదానికి ▭ గీయండి.

ఇ) కింది వాక్యాల్లో 'దండ' పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.

1. పాప పూలను దండగా గుచ్చింది.
2. పాప గుడికి దండ తెచ్చింది.
3. పూజారి దేవుడికి దండ వేశాడు.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

ఈ) కింది బొమ్మ చూడండి. పదాన్ని చదువండి. అక్షరాలు చదువండి.



గద

గద

| గ | ద |
|---|---|

| గ | ద |
|---|---|

ఉ) కింది గళ్ళలోని అక్షరాలు చెప్పండి.

| గ | ద | వ | డ | ం |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

2, 3, 4 అక్షరాలు కలిపి చదువండి.

2, 5, 4 అక్షరాలు కలిపి చదువండి.

2, 4 అక్షరాలు కలిపి చదువండి.

3, 5, 2 అక్షరాలు కలిపి చదువండి.

ఊ) కింది పదాలు, వాక్యాలు చదువండి. 'ద' అక్షరం కింద గీత గీయండి.

| | | | |
|---|---|---|---|
| గద | వంద | దవనం | దవడ |
| గడ | కంద | వందనం | దడదడ |
| జడ | దండ | నందనం | గబగబ |
| దడ | దంతం | చందనం | గడగడ |
| వడ | గండం | కదనం | దబదబ |

ఈ పలక అమల పలక.

ఈ దండ వసంత దండ.

ఈ బలపం వనజ బలపం.

ఈ గంప లత గంప.

# III రాయండి



అ) కింది చుక్కలు కలుపుతూ అక్షరాలు రాయండి. కలిపి చదువండి.

| దం | డం |
|---|---|
| దం | డం |
| దం | డం |
| దం | డం |
| దం | డం |

| దం | తం |
|---|---|
| దం | తం |
| దం | తం |
| దం | తం |
| దం | తం |

| వం | ద | నం |
|---|---|---|
| వం | ద | నం |
| వం | ద | నం |
| వం | ద | నం |
| వం | ద | నం |

ఆ) కింది పదాలు చూసి గీతల్లో అందంగా రాయండి.

దవడ వరద గరక వదనం వంకర

ఇ) బొమ్మను చూసి కింది ఖాళీల్లో సరైన పదాలు రాయండి.

1. దేవుని మెడలో  వేద్దాం.

   దేవుని మెడలో .................. వేద్దాం.

2. భీముని చేతిలో  ఉన్నది.

   భీముని చేతిలో .................. ఉన్నది.

3. ఏనుగు  తెల్లన.

   ఏనుగు .................. తెల్లన



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

ఈ) గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.

| | | | |
|---|---|---|---|
| బ | ర | శ | న |
| స | జ | ఈ | గ |
| ఉ | అ | త | డ |

1. శనగ
2. ............
3. ............
4. ............
5. ............
6. ............


ఉ) కింది పదాలలో మొదటి అక్షరం తొలగించగా ఏర్పడే కొత్త పదాలు పక్కన రాయండి. చదువండి.

1. తగరం – ______
2. సవరం – ______
3. పవనం – ______
5. సరసం – ______
6. శనగ – ______
7. దవడ – ______

## IV సృజనాత్మకత




కింది బొమ్మ చూడండి. మీరు గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.





# 10. ఈత (ఈ)



చెరువుకు పోదాం చెలో చెలో
ఈతలు కొడదాం చెలో చెలో

ఈత కొడుతు పోటీ పడుతూ
చేపలమవుదాం చెలో చెలో

ఈతకు పోదాం చెలో చెలో
చేపలమవుదాం చెలో చెలో

చేపల్లాగ ఈత కొడుతూ
మట్టిని తెద్దాం చెలో చెలో

ఈతకు పోదాం చెలో చెలో
మట్టిని తెద్దాం చెలో చెలో

బంక మట్టితో బొమ్మలు చేసి
ఆటలాడుదాం చెలో చెలో
చెలో చెలో... చెలో చెలో



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

## I వినండి - మాట్లాడండి



అ) గేయం పాడండి. అభినయించండి.



ఆ) పాఠం బొమ్మ చూడండి. ఏం జరుగుతున్నదో చెప్పండి.

ఇ) గేయంలో పిల్లలు ఏమేం చేద్దామని చెపుతున్నారు?

ఈ) గేయంలో పిల్లలు బంకమట్టితో బొమ్మలు చేస్తాం అని చెప్పారుగదా! మీరైతే మట్టితో ఏమేం బొమ్మలు చేస్తారు?

## II చదువండి



అ) కింది వాక్యాలు, పదాలు గేయంలో గుర్తించండి. వాక్యాల కింద గీత గీయండి. పదాలకు '◯' చుట్టండి.

1. ఈత కొడుతూ పోటీపడుతూ
2. చేపల్లాగా ఈత కొడుతూ
3. ఈతకు పోదాం చెలో చెలో
4. ఈతలు, మట్టిని, బొమ్మలు, చెరువుకు

ఆ) కింది బొమ్మలు చూసి వాక్యాలు చెప్పండి. కింది వాక్యాల్లో 'ఈత' పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.



ఈత పోటీ జరిగింది.



రవి ఈత కొట్టాడు.



ఈతలో రవికి బహుమతి వచ్చింది.

ఇ) కింది బొమ్మచూడండి. పదాన్ని చదువండి. అక్షరాలు చదువండి.



ఈక

ఈక

| ఈ | క |
|---|---|

| ఈ | క |
|---|---|

ఈ) కింది గళ్ళలోని అక్షరాలు చెప్పండి.

| ఈ | గ | క | త | ల |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?





1, 2 అక్షరాలు కలిపి చదువండి.

1, 3 అక్షరాలు కలిపి చదువండి.

1, 4 అక్షరాలు కలిపి చదువండి.

1, 5 అక్షరాలు కలిపి చదువండి.

ఉ) కింది బొమ్మలకు తగిన పదానికి '◯' చుట్టండి.

1.  ఈల, ఈత, ఈగ
2.  ఈల, ఈగ, ఈక
3.  ఈగ, ఈత, ఈక
4.  ఈత, ఈల, ఈక

ఊ) కింది పదాలు చదువండి. 'ఈ' అక్షరానికి '◯' చుట్టండి.

| | | | |
|---|---|---|---|
| ఈగ | ఈత | లతఈల | ఈగడం |
| ఈల | ఈగ తల | గజ ఈత | ఈడ |
| ఈక | ఈదడం | ఈవల | ఈదర |



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

# III రాయండి



అ) కింది చుక్కలు కలుపుతూ అక్షరాలు రాయండి. కలిపి చదువండి.

| ఈ | ల |
|---|---|
| ఈ | ల |
| ఈ | ల |
| ఈ | ల |
| ఈ | ల |

| ఈ | క |
|---|---|
| ఈ | క |
| ఈ | క |
| ఈ | క |
| ఈ | క |

| ఈ | గ | త | ల |
|---|---|---|---|
| ఈ | గ | త | ల |
| ఈ | గ | త | ల |
| ఈ | గ | త | ల |
| ఈ | గ | త | ల |

ఆ) కింది పదాలు చూసి గీతల్లో అందంగా రాయండి.

ఈత ఈదడం ........................ లత ఈల ........................


........................ ........................

........................ ........................


........................ ........................

........................ ........................

ఇ) బొమ్మను చూసి కింది ఖాళీల్లో సరైన పదాలు రాయండి.

1. ఈ  ఎగురుతున్నది.

ఈ ........................ ఎగురుతున్నది.

2. ఈ  నెమలి ఈక.

ఈ ........................ నెమలి ఈక.

3. రాజు  ను ఊదాడు.

రాజు .................... ను ఊదాడు.

4. చెరువులో శీను  కొడుతున్నాడు.

చెరువులో శీను .................... కొడుతున్నాడు.

**ఈ) కింది గళ్ళలో ఉన్న అక్షరాలతో ఏర్పడే పదాలు రాయండి.**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| వ | ఈ | ప | క | ఉ | త | న | గ |
| డ | ం | జ | ల | శ | స | బ | అ |

ఈగ .................... ....................

.................... .................... ....................


.................... .................... ....................

.................... .................... ....................

## IV సృజనాత్మకత



**కింది బొమ్మ చూడండి. మీరు గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.**






తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

# 11. మంచం (మ, చ)





తాతా కొన్నడు కొత్తా మంచం
నాయన తెచ్చే నవారు మంచం
అమ్మకేమో అల్లిన మంచం
అన్నకు ఇచ్చే నులకా మంచం
అక్క మెచ్చెను పట్టె మంచం
నాకు నచ్చిన పొట్టి మంచం
గట్టి మంచమని ఎగిరితె కొంచెం
పట్టున విరిగెను పొట్టి మంచం